# పాల్కురికి సోమనాథుడు

తల్లి: శ్రీయాదేవి
తండ్రి: రామదేవుడు
స్థలం: జనగామ దగ్గరలోని పాలకురికి

## రచనలు

- బసవ పురాణము
- పండితారాధ్య చరిత్ర
- వృషాధిప శతకము
- బసవోదాహరణము
- అనుభవసారము
- చెన్నమల్లు సీసములు
- చతుర్వేద సారము
- బసవన స్తోత్రము
- బసవాష్టకం
- అక్షరాంక గద్యం
- నమస్కార గద్యం
- పంచ ప్రకార గద్యం
- సోమనాథ స్తవము
- వృషభాష్టకము
- సోమనాథ భాష్యం
- రుద్ర భాష్యం



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- సద్గురు రగడ
- గంగోత్పత్తి రగడ

మన తెలుగు కవులలో, రచయితలలో అగ్రగణ్యుడు. ఈయన వీరశైవుడు. పదమూడవ శతాబ్దికి చెందినవాడు. ఈయన రచనలు , చదివేవారి ఆలోచనకు ఏ విషయాన్ని విడిచిపెట్టకుండా ప్రతి విషయాన్ని అత్యంత విస్తృతంగా విపులంగా వర్ణించబడినాయి అని సాహితీకారులు చెపుతారు. ప్రత్యేకంగా శివుడిని వర్ణించేటప్పుడు ఈయన రచనలు ఆవేశభరితంగా , గంగా ప్రవాహంలాగా ఉండి మనస్సుకి ఒక పులకింత కలగచేస్తుంది అని వినికిడి. జాన తెనుగుని అద్భుతంగా వాడిన కవి మన పాల్కురికి వారు.

ఇక్కడ బసవ పురాణం గూర్చి ఒక చిన్న మాట. బసవపురాణం ఏడు అధ్యాయాలుగా రచించబడింది. మొదటి అధ్యాయంలో కల్యాణకటకంలో నందికేశ్వరుడు , బసవేశ్వరుడుగా ఎలా రూపాంతరం చెందాడు, అతని వివాహం, సంగమేశ్వరుడికి ప్రియభక్తుడిగా ఎలా మారాడు అనేది వివరించబడింది.

రెండవ భాగంలో బసవేశ్వరుడు బిజ్జలుని రాజ్యంలో మంత్రిగా నియమించబడి తన రాజనీతిజ్ఞత, ప్రజలకు తన అద్భుతాలు ఎలా ప్రదర్శించాడో వివరించబడింది.

మూడవ భాగంలో బసవేశ్వరుడు, ముగ్ధ భక్తుల కథలను చెన్న బసవన్నకి ఎలా విశదీకరించాడో వివరించబడింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నాలుగవ భాగంలో ఇతర శైవ భక్తులయిన మడివాలు మాచయ్య, మరియు ఇతర భక్తుల కథా విశేషాలు వివరించబడినాయి.

బసవేశ్వరుడికి సమకాలీనులయిన ఇతర శైవ భక్తుల కథలు ఐదవ భాగంలో వివరించబడినాయి. ఆరవ భాగం ఏకనాథ రామయ్య మొదలగు వారి కథల సంపుటిగా వివరించబడింది.

ఏడవ భాగంలో బసవేశ్వరుడు సంగమేశ్వరుడిలో ఐక్యం కావటం, బిజ్జల మహారాజు హత్య, కల్యాణ కటకం పతనం వివరించబడినాయి. అద్భుతమయిన రసావేశం కలిగిన రచన ఈ బసవ పురాణం.

ఇతర రచనలు, విశేష వివరాలు తెలిస్తే పంపించమని విన్నపము

మీ వంశీ

Keywords: pAlkuriki sOmanAthuDu, pAlkuriki sOmana, basava purANamu, panDitArAdhya charitra, vRshAdhipa Satakamu, basavOdAharaNamu, anubhavasAramu, veera Saiva sampradAyam, chennamallu sIsamulu, chaturvEda sAramu, basavana stOtramu, basavAshTakam, aksharAnka gadyam, namaskAra gadyam, pancha prakAra gadyam, sOmanAtha stavamu, vRshabhAshTakamu, sOmanAtha bhAshyam, rudra bhAshyam, sadguru ragaDa, gangOtpatti ragaDa



PDF created with pdfFactory trial version www.pdffactory.com